

హుజరాబాద్, ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి : మున్సిపాలిటీ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట చైర్మన్ పీఠాలు అప్పగించండి నిధుల వరద పారిస్తా అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

మిగతా 3లో...

## ఒక్క అవకాశం ఇవ్వండి...

- మున్సిపాలిటీలకు నిధుల వరద పారిస్తా - మోడల్, నాయిని చెరువుల అభివృద్ధి చేస్తాం

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 6-2-2026 పేజీలు : 07

# తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం





కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 5( ప్రజాజ్యోతి)
దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాలనను సాగిస్తున్నామని స్పష్టం చేశారు.గురువారం ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన - ప్రగతి బాట కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.25 గంటలకు చేరుకోగా రాష్ట్ర మంత్రులు. శసనసభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, మక్కన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం బహిరంగ సభ వద్ద రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగు వెదిర గ్రామంలో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 5 కోట్లతో గంగాధర మండలం మధురానగర్ చేపట్టనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మిగతా 7లో...

- కరీంనగర్ వరంగల్ జంట నగరాల అభివృద్ధికి ప్రత్యేక కృషి.. - డంపు యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.. - కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- ధర్మపురి కొండగట్టు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం.. - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి- కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

# అభివృద్ధికి అభయ"హస్తం"



- హుజురాబాద్ అభివృద్ధి ప్రదాత "వడ్లూరి" - జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం

**హుజురాబాద్, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి :**
22వ వార్డు అభివృద్ధికి ఇదే మా అభయ"హస్తం" అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి శ్రీలేఖ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి అంటేనే వడ్లూరి అనేంతగా హుజురాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ ది. అదే తరహాలో 22 వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తూ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రోడ్ల వెడల్పు నుండి పట్టణ సుందరీ కరణ పనులను ఆయన చేసిన విషయం హుజురాబాద్ ప్రజలకు తెలిసింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యంత సుందరంగా హిందూ స్మశాన వాటిక నిర్మించారు. అంతేకాకుండా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ పార్కు ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా చిన్నచిన్న డబ్బాలలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల ఇబ్బందులను గుర్తించి షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేశారు. అంబేద్కర్ వద్ద ఫౌంటెన్ నిర్మాణం తో పాటు సూపర్ బజార్ రోడ్డు ఇరుకుగా ఉండి వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేది. రోడ్డు వెడల్పు పనులను చేపట్టి ఆ సమస్యను పరిష్కరించిన వ్యక్తి వడ్లూరి విజయ్ కుమార్. పట్టణంలోని సిసి రోడ్లు, డ్రైనేజీ చేసి హుజురాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు.

**- జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం**

మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె వడ్లూరి శ్రీలేఖ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శ్రీలేఖకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. తన తండ్రి తరహాలోనే వార్డు అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల డ్రైనేజీ వ్యవస్థ అతలాకుతలంగా ఉందని తనని గెలిపిస్తే మొదలు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా సిసి రోడ్ల నిర్మాణం తోపాటు అన్ని అభివృద్ధి పనులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సహకారంతో అభివృద్ధి చేసి తీరుతానని హామీ ఇచ్చారు.

# ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ



**తిమ్మాపూర్ ఫిబ్రవరి 5( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు శివారు జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్ జీ టేస్ట్ దాబా – ఫ్యామిలీ రెస్టారెంట్ ను మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డా.కవ్వంపల్లి అనురాధ, 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, దాబా యజమానులు కనపర్తి వెంకటసాయి, అంతగిరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ జీవో 25 ను సవరించాలి

### టిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్




**ధర్మారం,జనవరి 5(ప్రజా జ్యోతి న్యూస్):** ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 25ను సవరించి ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఉండేలా చూడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలకేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం ఆలోచించి రేషనలైజేషన్ ప్రక్రియలో విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి తో సంబంధం లేకుండా ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయించేలా చేసి విద్యార్థుల తల్లిదండ్రులకుప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దిశలో అడుగులు వేస్తూ ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం వచ్చేలా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పిఆర్సి ని వెంటనే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సహకరించాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ సమక్షంలో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు ఇరవై మంది తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంలో చేరగా వారికి సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో టిపిఎస్ ఉపాధ్యాయ సంఘ మండల అధ్యక్షులు గుర్రాల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం దశరథ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేవేని జగన్, రాష్ట్ర బాధ్యులు వనపర్తి అంజయ్య, జిల్లా నాయకులు నూతి మల్లన్న, వ్యాల్ల రాజేందర్ రెడ్డి,గంద్రాతి శ్రీలత, జక్కుల శ్రీదేవి,బండారు జలపతి, అడిశర్ల సతీష్ కుమార్,చిదురాల భాగ్యలక్ష్మి, టి.స్వప్న,ఎల్. సిద్దిరాములు, వెంకటేశ్వర్లు,మూల రమాదేవి, జి. ప్రసన్న కుమారి,గుండా ప్రభాకర్, బద్దం ప్రకాష్ రెడ్డి,ముద్దసాని సతీష్, కోట శశి,గుండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టి.పి.ఎస్.మండల అధ్యక్షులుగా జి.గంగారెడ్డి ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా దశరథరెడ్డి





**ధర్మారం,ఫిబ్రవరి5(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేని జగన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ధర్మారం మండల అధ్యక్షులుగా పైడిచింతలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల గంగారెడ్డి ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పత్తిపాక లంబాడితండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం దశరథ రెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా బండారు జలపతి,ఉపాధ్యక్షులుగా అడిశర్ల సతీష్ కుమార్, సి. హెచ్.ప్రసాద్,జి.కృష్ణ హరి, మహిళా ఉపాధ్యక్షులుగా చిదురాల భాగ్యలక్ష్మి, టి.స్వప్న,ఎస్. రాజేశ్వరి, కార్యదర్శులుగా ఆర్. సుధాకర్,ఎల్. సిద్దిరాములు, వెంకటేశ్వర్లు,మహిళా కార్యదర్శులుగా మూల రమాదేవి,ఆర్. జానకి, జి. ప్రసన్న కుమారి,జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి శ్రీలత,గుండా ప్రభాకర్,బద్దం ప్రకాష్ రెడ్డి, అర్పిత,ఈ. స్వరూప,స్వాతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర బాధ్యులు వనపర్తి అంజయ్య, జిల్లా బాధ్యులు నూతి మల్లన్న, వ్యాల్ల రాజేందర్ రెడ్డి,జక్కుల శ్రీదేవి, వెంకటేశ్వర్లు,ముద్దసాని సతీష్, కోట శశి,గుండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అభయ"హస్తం"

### - హుజురాబాద్ అభివృద్ధి ప్రదాత "వడ్లూరి"

### - జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం



**హుజురాబాద్, ఫిబ్రవరి 5, (ప్రజాజ్యోతి :** 22వ వార్డు అభివృద్ధికి ఇదే మా అభయ"హస్తం" అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి శ్రీలేఖ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి అంటేనే వడ్లూరి అనేంతగా హుజురాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ ది. అదే తరహాలో 22 వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తూ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రోడ్ల వెడల్పు నుండి పట్టణ సుందరీ కరణ పనులను ఆయన చేసిన విషయం హుజురాబాద్ ప్రజలకు తెలిసిందే. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యంత సుందరంగా హిందూ స్మశాన వాటిక నిర్మించారు. అంతేకాకుండా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ పార్కు ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా చిన్నచిన్న డబ్బాలలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల ఇబ్బందులను గుర్తించి షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేశారు. అంబేద్కర్ వద్ద ఫౌంటెన్ నిర్మాణం తో పాటు సూపర్ బజార్ రోడ్డు ఇరుకుగా ఉండి వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేది. రోడ్డు వెడల్పు పనులను చేపట్టి ఆ సమస్యను పరిష్కరించిన వ్యక్తి వడ్లూరి విజయ్ కుమార్. పట్టణంలోని సిసి రోడ్లు, డ్రైనేజీ చేసి హుజురాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. **– జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం:**మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె వడ్లూరి శ్రీలేఖ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శ్రీలేఖకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. తన తండ్రి తరహాలోనే వార్డు అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల డ్రైనేజీ వ్యవస్థ అతలాకుతలంగా ఉందని తనని గెలిపిస్తే మొదలు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా సిసి రోడ్ల నిర్మాణం తోపాటు అన్ని అభివృద్ధి పనులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సహకారంతో అభివృద్ధి చేసి తీరుతానని హామీ ఇచ్చారు.

# ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**గంభీరావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం రోజున ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లను సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్, ఉపసర్పంచ్ ప్రియాంక శ్రవణ్ యాదవ్ లు అర్హులైన మహిళలకు హెచ్.పి గ్యాస్ వారి సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు గణేష్ రెడ్డి, లు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి




**కొనరావుపేట: ఫిబ్రవరి.05(ప్రజా జ్యోతి):**
ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జలగాం అరవింద్ రావు,కోరారు . కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఉపాధి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందని అన్నారు వ్యవసాయ పనులు లేకపోవడం వలన కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

**- మున్సిపాలిటీలకు నిధుల వరద పారిస్తా**

**- మోడల్, నాయిని చెరువుల అభివృద్ధి చేస్తాం**

**- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**



**హుజరాబాద్, ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి :**
మున్సిపాలిటీ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట చైర్మన్ పీఠాలు అప్పగించండి నిధుల వరద పారిస్తా అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం స్థానిక బృందావన్ చౌరస్తాలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలను ఇలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే ఇంటి పన్ను, నల్ల పన్ను, వ్యాపార పన్నుల పెంపులు ఖాయమని అన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపించి చైర్మన్ పీఠాలు అప్పగిస్తే ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ లో గెలిపిస్తే మున్సిపాలిటీలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద చిల్లిగవ్వలేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానని మాట ఇచ్చి తప్పారని తెలిపారు. సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాసుపత్రులకు మెడికల్ ఎక్విప్మెంట్ అందజేశామని తెలిపారు. కానీ డాక్టర్లు, సిబ్బంది లేకపోవడంతో మెరుగైన వైద్యం అందడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించిందని, ఒకవేళ బాధ్యతాయుతంగా ఉంటే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి : ఎక్కటి రఘుపాల్ రెడ్డి



**వీణవంక, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:**
హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు ఇన్చార్జిగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డిని మరియు ఎండి సాహెబ్ హుస్సేన్ ని నియమించారు. ఈ సందర్భంగా 9 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ విజయానికి కృషి చేయాల్సిన బాధ్యతలను వారికీ అప్పగించారు.ఇన్చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎక్కటి రాఘు పాల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం వారిపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. తొమ్మిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీకాంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా గడప గడప ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నందున, మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మరింత వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని రఘుపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రాగు నీటి నివారణకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ - మండల స్థాయి సర్పంచ్ కార్యదర్శులతో ముందస్తు ప్రణాళిక**



**గంభీరావుపేట, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**
వేసవి కాలము సమీపిస్తున్న వేల త్రాగునీటి ఎద్దడికి ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో గురువారము రోజున గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్పంచ్ లు, కార్యదర్శులతో కార్యచరణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. నీటి కొరత ఉన్న గ్రామాల్లోని వార్డులలో నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచించారు. వేసవిలో నీటి కొరత లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఆయా గ్రామాల సర్పంచ్ లు కార్యదర్శులపై ఉందని వివరించారు. ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి కోరారు. సమావేశంలో ఇఈ సుమలత, డిఈ రాము, డిఈఈ పావని, డిఆర్డిఏ జయసుధ, ఎంపీఓ సుధాకర్, ఏఈలు ప్రేమ్ చందర్ వేణు లతోపాటు పలు గ్రామాల సర్పంచ్ లు, పంచాయితీకార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి స్పందన



**కోనరావుపేట: ఫిబ్రవరి.05(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం కనగర్తిలో గురువారం నిర్వహించిన కంటివైద్య శిబిరానికి స్పందన లభించింది. ఎల్లారెడ్డిపేటలోని అశ్వినిహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు కొంతమందికి“ఆపరేషన్లు చేయవలసి ఉండగా ఎల్లారెడ్డిపేటలోని ఆస్పత్రిలో ఉచితంగాచేస్తామని తెలిపారు. అనంతరం కంటికి సంబంధించిన జాగ్రత్తల గురించిప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాలస్వామిదాసు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన 11వ వార్డు కలవల అంజలి సాగర్, 13వ వార్డు సిద్ధ తిరుపతి, 14వ వార్డు పద్మ అబ్బాయి గౌడ్, 15వ వార్డు గాదాసు మంజుల--రవీందర్, 4వ వార్డు బిరుదు కృష్ణలకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం--పట్టణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత పాలనలో పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# ఎల్లమ్మ గుడికి 50 వేల రూపాయలు విరాళం అందజేత

**ముత్తారం ఫిబ్రవరి, 05 (ప్రజా జ్యోతి):** మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ సింగరేణి ఉద్యోగి రూ.50 వేల విరాళాన్ని గురువారం రోజు ఆలయ కమిటీ గౌడ సంఘం సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాస్ గౌడు మాట్లాడుతూ గ్రామీణ ఆరాధ్య దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ గుడి నిర్మాణం లో తన వంతుగా సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఆలయ కమీటి సభ్యులు, గౌడ కులస్తులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ గౌడ సంఘం సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు..

# గ్రామ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

**కొనరావుపేట: ఫిబ్రవరి.05(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన శ్రీరామ గ్రామ సమైక్య భవన నిర్మాణానికి గురువారం రోజున భూమి పూజ చేశారు ఈ సందర్భంగా గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని అలాగే భవన నిర్మాణం పూర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మారెడ్డి ,ఉపసర్పంచ్ ఎంపీడీవో స్నిగ్ధ,వివో అధ్యక్షులు ,ఏపీఎం, సిసి పంచాయతీ కార్యదర్శి, వివో , వార్డు సభ్యులు,




మహిళా సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ టాపర్ గా సుహాన్

**శంకరపట్నం: (ప్రజా జ్యోతి) :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంశ్రీశీ లింగాపూర్ గ్రామానికి చెందిన అంతం లింగారెడ్డి మాధవి లత కుమారుడు సుహాన్ రెడ్డిసుచిరిండియా నిర్వహించిన సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ లో టాపర్ గా అంతం సుహాన్ రెడ్డి నిలిచాడు. సుచిరిండియా ఆరు రాష్ట్రాల్లోని ఒకటి నుండి పదో తరగతి వరకు చదివి విద్యార్థులకు ఈ ఒలంపియాడ్ నిర్వహించింది. ఇందులో లక్ష మంది విద్యార్థులు పాల్గొనగా తరగతుల వారీగా టాపర్స్ ను ఎంపిక చేసింది. శంకరపట్నం మండలం లింగాపూర్ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంతం అంతం సుహాన్ రెడ్డి ప్రస్తుతం కరీంనగర్ పారామితా పాఠశాలలో 8వ తరగతి




చదువుతున్నాడు. బాల్యం నుండే చదువులో ముందంజలో ఉన్న సుహాన్ రెడ్డి సుచిరిండియా నిర్వహించిన ఈ ఒలంపియాడ్ లో 8వ తరగతి విభాగంలో టాపర్గా నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఈ నెల మూడో తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు, ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ , శివాజీ రాజాలు సుహాన్ రెడ్డికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుహాన్ రెడ్డిని పారామితా పాఠశాలల చైర్మన్ ఈ. ప్రసాదరావు, అంతం తిరుపతి రెడ్డి, అంతం శ్రీనివాస్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణ రెడ్డి, పోస్ట్ మాస్టర్ ఎ.కృష్ణారెడ్డిలు అభినందించారు.

# బిఆర్ఎస్ లో చేరిన ముదిరాజ్ సంఘం నేత



**చొప్పదండి, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడుగు రాజేశం గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో ఆయన గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడిని అయినప్పటికీ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తనను పోలీసుల అదుపులో ఉంచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన విషయంలో మండల కాంగ్రెస్ నాయకులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారని వాపోయారు. అందుకే తాను కాంగ్రెస్ నుంచి బి ఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లోక రాజేశ్వర్ రెడ్డి , బిసవేణి రాజశేఖర్ గౌడ్ , ముద్దం కుమార్, టిఆర్ఎస్వి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికపాఠశాలలవిద్యార్థులకు మండల స్థాయి విజ్ఞాన ప్రశ్నావళి (క్విజ్)పోటీలు,మండలవిద్యాధికారి

**వినయ్ కుమార్.**

**చందుర్థి,ఫిబ్రవరి,05:ప్రజాజ్యోతి.** జాతీయవిజ్ఞానదినోత్సవం,సందర్భంగ



చందుర్థి మండలంలోని ప్రాథమికపాఠశాలల విద్యార్థులకు విజ్ఞాన ప్రశ్నావళి(క్విజ్)పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి, వినయ్ కుమార్ ఒక ప్రకటనలోతెలిపారు సందర్భంగాఆయనమాట్లాడుతూ,విద్యార్థులలోశాస్త్రీయదృక్పథాన్ని, జిజ్ఞాసను మరియు పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీలప్రధానఉద్దేశ్యమనిపేర్కొన్నారు. పోటీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.కాంప్లెక్స్ స్థాయి పోటీలు: ఈ నెల 17-02-2026నమండలంలోని అన్నిపాఠశాల సముదాయాల, పరిధిలో3, 4,5వతరగతివిద్యార్థులకు పోటీలు నిర్వహించబడతాయి. మండల స్థాయి పోటీలు కాంప్లెక్స్స్థాయిపోటీలలోప్రతిభకనబరిన విజేతలకుఈనెల25-02-2026న మండల స్థాయిలో తుది పోటీలు నిర్వహిస్తారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి లంక సదయ్య జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల. గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ లంక సదయ్య. జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన మల్యాలలో యువకులు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శాలువాలతో. ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ. డైరెక్టర్ కునారపు రమేష్. వార్డు సభ్యులు కాసర్ల శ్రీధర్ రెడ్డి. ఏరా బాటి శృతి. రవి గడ్డం. అరుణ .సందీప్. రేండ్ల సుమలత. నాగేష్. బసవత్తుల జ్ఞానేంద్ర చారి. తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ

**మేడిపల్లి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** మేడిపల్లి మండలం కట్లకుంటలో దూదేకుల మసూమ్ భాయ్ కొన్ని రోజుల క్రితం మరణించడంతో వారి కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో నిత్యవసర సరుకులు వివరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీపతి దామోదర్, వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జారపు అనిల్ కుమార్,కార్య వర్గ సభ్యులు కట్ట రమేష్, మాదాసు రవి, ఎలిగేటి అంజయ్య, వడ్ల పెద్ద రాజన్న, గాజోజీ హమంత చారి, శ్రీరాముల విజయ్, పిప్పెర అశోక్, మర్రిపెల్లి సత్తయ్య, సజ్జు, దూదేకుల సంఘం పెద్దమనుషులు మహమ్మద్ రహీం, నౌసిర్ మరియు ముస్లిం పెద్దమనుషులు మజీద్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



# జమ్మికుంట మున్సిపల్ బరిలో ఒగ్గు రమేష్

-28వ వార్డ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

-వార్డు సమస్యల అవగాహనతో మీ ముందుకు వస్తున్న

-మహిళ సంఘ భవన నిర్మాణం కి కృషి చేస్తా

-ఒక అవకాశం ఇస్తే ఐదేళ్లు సేవకుడిగా ఉంటా





**జమ్మికుంట, ఫిబ్రవరి05 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపల్ బరిలో ఒగ్గు రమేష్28వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ముందుకుజమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు రమేష్ బరిలో నిలిచినట్లు ఆయన ప్రకటించారు. గత 20 సంవత్సరాలుగా ఎంప్లాయిస్ కాలనీలో నివసిస్తూ, స్థానిక ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూసి, తెలుసుకుని, పరిష్కార మార్గాలపై స్పష్టమైన అవగాహనతో ఎన్నికల బరిలోకి వచ్చినట్లు తెలిపారు. 28వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఒగ్గు రమేష్, ప్రజలు ఒక అవకాశం ఇస్తే రానున్న ఐదేళ్ల పాటు సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఎంప్లాయిస్ కాలనీతో పాటు వార్డులోని అన్ని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు స్థాయిలో పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. చిన్న సమస్య అయినా ఆలస్యం కాకుండా మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగేలా కృషి చేస్తానన్నారు. రానున్న ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా అందేలా నిష్పక్షపథంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో వివక్షకు తావు లేకుండా, నిజమైన లబ్ధిదారులకే ప్రయోజనం చేకూరేలా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలే తన బలం, ప్రజలే తన ఆశీర్వాదమని పేర్కొంటూ, 28వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒగ్గు రమేష్‌కు వార్డులోని పలువురు నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు.

# బాండ్ పేపర్‌పై హామీలు 26వ వార్డులో చర్చనీయాంశం

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి :**మెట్ పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్ బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ ఇవ్వడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం జారీ చేసిన నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు అభివృద్ధి హామీలను ప్రకటించారు. వార్డులో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల అమలులో విఫలమైతే బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు. రాతపూర్వక హామీలు ఇవ్వడం అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని వార్డు వాసులు అభిప్రాయపడుతున్నారు.



# ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు

**ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**మెట్‌పల్లి చెక్‌పోస్ట్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు తదితర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమానాస్పద వాహనాలు, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాల కోసం నగదు తీసుకెళ్తే సంబంధిత బిల్లులు, పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహన తనిఖీలు కొనసాగుతాయని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ మరియు చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.




# మరోసారి అవకాశం ఇవ్వండి: 1వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మార్గం హనుమండ్లు

**- డబ్బు రాజకీయాలకు దూరంగా నిలిచిన నిజాయితీ నాయకుడు**

**- బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మార్గం హనుమండ్లు ప్రచారం ప్రజల ఆదరణతో జోరుగా కొనసాగుతోంది. స్వచ్ఛమైన రాజకీయాలు, సేవాభావమే తన అస్త్రంగా ప్రజల ముందుకు వచ్చిన హనుమండ్లుకు వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. "పొరపాటున కూడా ఎవరి దగ్గర ఒక్క రూపాయి, పైసా కూడా ఆశించని వాడిని" అని ఆయన స్పష్టం చేయడంతో ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది. డబ్బు పంపకాల రాజకీయాలకు తావులేకుండా, నిజాయితీతోనే గెలవాలన్న ఆయన నిబద్ధతను ప్రజలు స్వాగతిస్తున్నారు. ప్రజల విశ్వాసమే బలంఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా వింటూ, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్న హనుమండ్లుకు వార్డు వాసులు మద్దతుగా నిలుస్తున్నారు. అభివృద్ధి, పారదర్శకత, అందుబాటు నాయకత్వమే తమ ఎంపిక అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు, మార్గం హనుమండ్లును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. నిజాయితీగా పనిచేసే నాయకుడికే తమ ఓటు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, "రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించబోతోంది. ప్రజలు అభివృద్ధిని చూశారు, అనుభవించారు. అందుకే మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టబోతున్నారు" అని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా 1వ వార్డులో మార్గం హనుమండ్లుకు లభిస్తున్న ప్రజాభిమానమే విజయానికి ప్రధాన ఆధారమని ఆయన తెలిపారు. మొత్తంగా 1వ వార్డులో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల విశ్వాసం, అభ్యర్థి నిజాయితీ, పార్టీ నాయకుల ధీమా కలిసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సూచిస్తున్నాయి.



# రైతు శ్రేయోభిలాషులు సాన జయాకర్,మారుతిలకు ఘన సన్మానం



**ఎండపల్లి,ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి) :** మండలంలోని గుల్లకోట గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యలను,వ్యవసాయాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న గ్రామంలో విద్యుత్ సమస్య ఏదైనా రైతుల సమస్య పరిష్కారం దిశగా రైతుల ప్రయోజనమే ద్యేయంగా నిరంతర సాధకులు సాన జయాకర్ సాన మారుతి కి, రైతులు ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, రైతులకు విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా,వ్యవసాయంలో సాంకేతికతను ఉపయోగించి, ఆధునాతన పద్ధతులలో , వ్యవసాయాన్ని సాగు చేయడమే కాకుండా, రైతులకు ప్రోత్సాహాన్నిస్తూ, వారు ఇస్తున్న సహకారాన్ని గుర్తుచేస్తూ వారిని రైతు శ్రేయోభిలాషులు గా పేర్కొంటూ వారి కృషిని అభినందిస్తున్నారు కాగా గ్రామ రైతులకు విద్యుత్ సమస్య ఇక ఉండదని, గ్రామస్తులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని సాన జయాకర్ ,మారుతి తెలిపారు.

# మేడిపల్లి మండలంలో తొలి మహిళా సమాఖ్య తభవన నిర్మాణానికి శ్రీకారం వల్లంపల్లిలో ఘనంగా భూమి పూజ



**మేడిపల్లి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ):** మేడిపల్లి మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. మండలంలోనే తొలిసారిగా మంజూరైన మహిళా సమాఖ్య జశీ భవన నిర్మాణానికి నేడు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. **నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం:** భూమి పూజ అనంతరం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజుమ,మండల పంచాయతీ అధికారి నీరజ, సర్పంచ్ సట్ట భూమేష్ కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీణా అంజుమ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ, భవన నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా నిర్మాణాల్లో ఎక్కడా నాణ్యత తగ్గకుండా చూడాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని పంచాయతీ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోర్తి గోపి రమ్య,పాలక వర్గ సభ్యులు, పంచాయత్ రాజ్ ఏఈ విజయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐకేపీ సీసీ విద్యాసాగర్ , మహిళా సంఘాల ప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న గ్రామ పాలకవర్గాన్ని ఈ సందర్భంగా అధికారులు అభినందించారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**- మున్సిపల్ ల అభివృద్ధి మా భాధ్యత- పదేళ్లలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు మున్సిపల్ అభివృద్ధికి చేసింది ఏం లేదు- ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి**





**జమ్మికుంట, ఫిబ్రవరి05( ప్రజాజ్యోతి ):** ఎన్నికలు రాగానే హుజురాబాద్ అభివృద్ధి అంటూ చెప్పే బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు గడిచిన రెండేళ్లలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణాలకు నిధులు ఎందుకు కేటాయించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని 2,15,16,17 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రచార సమయంలో అభ్యర్థులకు,ప్రణవ్ కు మంగళహారతులతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే సంక్షేమ పథకాల విషయంలో ఆదర్శంగా నిలుస్తూ ముందుకు వెళ్తున్నామని,గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,పేదవాడి కడుపులో ఆసరాగా సన్నబియ్యం పథకం,మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత రవాణా సౌకర్యం,10ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని,జీవితంలో ప్రతి మనిషి తలెత్తుకుని జీవించేలా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసామని,గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా ఇవ్వకుండా,పంచకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను మా కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతు చేసి త్వరలో పంచనుందని తెలియజేశారు. మహిళ ఆర్థిక ప్రగతిని పెంపొందించాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి ద్వారా,మహిళలకు వడ్డీ లేని రుణాలను అలాగే స్వయం ఉపాధి సంఘాలకు నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని తద్వారా మున్సిపల్ అభివృద్ధి బాధ్యత మాపై మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్డిఎఫ్ నిధుల ద్వారా పట్టణల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15కోట్లు మొత్తం 30 కోట్లు మంజూరు చేసిందని,ఈ నిధుల ద్వారా పట్టణాల సుందరీకరణతో పాటు అభివృద్ధి చేస్తామని,హాస్పిటల్స్ కు 30 లక్షలు ఇచ్చామని,అధికారంలో ఉన్న పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

**-కవిత ప్రశ్నలకు జవాబు చెప్పలేని బీఆర్ఎస్ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదు:** బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక స్కాములు చేశారని స్కీముల పేరిట తెలంగాణ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని సాక్షాత్తు కేసీఆర్ బిడ్డ కవిత చెసిన ఆరోపణలపై ఇప్పటికీ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు కూడా సమాధానం చెప్పడం లేదని దీనిపై మౌనంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు వారు చేసిన అవినీతిని ఒప్పుకున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ చెడ్డ అభ్యర్థులకు ఓటు వేయమని కేటీఆర్ చెప్పడం చూస్తుంటే వారు ఎంతటి అధికార దాహంతో ఉన్నారో అని అలాంటి వాళ్ళు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ కు ఓటు వేయడం అంటే డ్రైనేజ్ లో ఓటు వేసినట్టే అని అన్నారు. రెండు మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా తాము నిజాయితీగా నిబద్ధతగా పనిచేస్తామని దానికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు.

**-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు సున్నా:** హుజురాబాద్,జమ్మికుంట ప్రచారంలో బండి సంజయ్ వ్యాఖ్యలు చూస్తుంటే ఓట్లపై తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని నిధులు తీసుకొస్తామని చెప్పిన బిజెపి నాయకుల మాటలు ఉత్తకతలే అని మరోసారి అర్థమైందని విమర్శించారు ప్రణవ్. బిజెపి ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు ఏం తీసుకురాలేదని అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జమ్మికుంట,ఉప్పల్,బిజిగిరి షరీఫ్ రైల్వేస్టేషన్ ల అభివృద్ధికి నిధులు ఎందుకు తీసుకురాలేదని మండిపడ్డారు. గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంత అభివృద్ధికి అనేక నిధులు తీసుకొచ్చారని కరీంనగర్ టు తిరుపతి ట్రైన్,జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి,ఇల్లందకుంట దేవస్థానానికి నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కు పోటీ చేసే అభ్యర్థులు,వార్డ్ అధ్యక్షులు,పట్టణ,మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# గొలుసు దోపిడీ కేసులో 7 మంది అరెస్ట్

**మెట్ పల్లి, ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి:** పట్టణంలో గత జనవరి నెలలో వరుసగా జరిగిన ఆరు గొలుసు దోపిడీ ఘటనలను ఛేదించిన పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్, నవీన్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, డాగ్ స్క్వాడ్ ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు గురువారం మెట్ పల్లి కొత్త బస్టాండ్ వద్ద పండుగ రమేష్, పల్లెపు రమేష్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 3.5 తులాల బంగారు పుస్తెలతాడు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల సమాచారంతో గుంజే గంగాధర్, ఒర్సు గంగమణి సహా మరికొందరిని అరెస్ట్ చేసి మొత్తం 15 తులాల బంగారు, 32 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# ద్విచక్రన వాహనాలు ఢీ కొట్టి ఇద్దరు మృతి

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పెద్ద రాతుపల్లి .గ్రామానికి చెందిన. బొజ్జం సురేష్ 40 సంవత్సరాలు యువకుడు ఓదెల మండలం లోని. పోత్కపల్లి గ్రామానికి చెందిన ఫన్నీ చిన్న రాతుపల్లి గ్రామ క్రాస్ వద్ద తారుపల్లికి వెళ్లే దారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా అతివేగంగా ఢీ కొట్టుకొని పెద్దరాత్ పల్లి గ్రామానికి చెందిన బొజ్జం సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా. ఫన్నీ కొన ఊపిరితో కొట్టుమిట్టాడి తుది శ్వాస విడిచాడు సంఘటనను తెలుసుకున్న పోలీసులు. హుటాహు టీన తరలి వెళ్లారు. శవాన్ని పోస్టుమార్గం నిమిత్తం .ఆసుపత్రికి తరలించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ఫిబ్రవరి05 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతుబంధు, వృద్ధులకు 4000 పెన్షన్, మహిళలకు 2500 ఆర్థిక సాయం, వడ్లకు 500 బోనస్, తులం బంగారం, బతుకమ్మ చీరలు వంటి హామీలలో ఒక్కటీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. రైతులకు అవసరమైన యూరియా బస్తాల సరఫరాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడగానే ప్రజల ముందుకు వచ్చి మాయమాటలతో ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు అప్రమత్తంగా ఉండి, హామీల అమలుపై గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు బకాయిలు, సన్నబియ్యానికి బోనస్ బకాయిలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడం, నిరుద్యోగ భృతి గల్లంతు, విద్యా భరోసా కార్డ్ అమలు కాకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ రెండేళ్లుగా చెల్లించకపోవడం వంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ, ఆటో కార్మికులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయలేదన్నారు. జమ్మికుంట పట్టణంలోని 6, 7, 8, 21,5,15, 26, 27, 28, వార్డుల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్న ఆయన, తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో వరంగల్ మాజీ జడ్పీ చెర్మెన్ మారపల్లి సుదీర్ కుమార్, మాజీ మున్సిపల్ చెర్మన్ రాజేశ్వర్ రావు, వార్డు ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం..



**కరీంనగర్ వరంగల్ జంట నగరాల అభివృద్ధికి ప్రత్యేక కృషి..**

**డంపు యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం..**

**కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

**ధర్మపురి కొండగట్టు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం..**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 5( ప్రజాజ్యోతి)** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాలనను సాగిస్తున్నామని స్పష్టం చేశారు.గురువారం ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన –– ప్రగతి బాట కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.25 గంటలకు చేరుకోగా రాష్ట్ర మంత్రులు. శనసభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, మక్కన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం బహిరంగ సభ వద్ద రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగు వెదిర గ్రామంలో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 5 కోట్లతో గంగాధర మండలం మధురానగర్ చేపట్టనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అనేక ఏళ్ల నుంచి కరీంనగర్ నగరాన్ని పట్టిపీడిస్తున్న డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని. కరీంనగర్ వరంగల్ నగరాలకు మధ్య డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా కరీంనగర్ రింగ్ రోడ్డు మంజూరు చేస్తామని తద్వారా కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు వరంగల్ నగరాలను జంట నగరాలు అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. కరీంనగర్ గడ్డ నుంచే మలిదశ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర సాధనకు దోహదపడిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షల సంఖ్యలో ఇళ్లను లబ్ధిదారులకు అందించిందని, ఉచిత విద్యుత్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు విద్యార్థులు నిరుద్యోగులు మహిళల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు వచ్చే విద్యాసంవత్సరం నుండి లా, ఎల్ఎల్ఎం, ఇంజినీరింగ్ కళాశాలలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు బీమా పంపిణీ చేశామని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సమ్మక్క––సారలమ్మ జాతరలో సైతం మహిళలకు ఉచిత రవాణా కల్పించడం జరిగిందని తెలిపారు. ఉచిత రవాణా ద్వారా ప్రతి మహిళకు నెలకు దాదాపు రూ.4 వేల వరకు ఆదా అవుతుందని, ఇప్పటి వరకు దాదాపు రూ.9 వేల కోట్లను ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. మహిళా స్వయం ఉపాధి సంఘాలకు జీరో వడ్డీ రుణాలుగా రూ.27 వేల కోట్లు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని. వారిని అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు 1000 అద్దె బస్సులను కేటాయించామని వాటికి యజమానులు మహిళా లేనని స్పష్టం చేశారు. ఆదాని అంబానీలకు దీటుగా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. వారికి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతలు అప్పగించామని చెప్పారు. జగిత్యాలలో రోడ్డు విస్తరణ, యంగ్ ఇండియా స్కూల్ కొరకు స్థలాల్ని కేటాయిస్తామని, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు కేటాయించామని, ఆ అభివృద్ధి పనులు నడుస్తున్నాయని చెప్పారు. ధర్మపురి, కొండగట్టు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతాలను ఎకో టూరిజంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఆయా ప్రాంతాలను టూరిజం డెవలప్మెంట్ కింద తీసుకుని అభివృద్ధి చేస్తామని. పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, కరీంనగర్ వరంగల్ జిల్లాలను జంట నగరాలుగా తీర్చిదిద్దేలా రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి ఆ జిల్లాల మధ్యలో డంప్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చివరగా 2676 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.110 కోట్ల 10 లక్షల 12 వేల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఓటి కెనాల్స్ ఏర్పాటు జరిగిందని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణకు మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. తద్వారా కొండగట్టు ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులను ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటి బాధ తీరుతుందని, చొప్పదండి సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చొప్పదండి నియోజకవర్గానికి ఏటిసి డిగ్రీ కాలేజ్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ధర్మపురి కొండగట్టు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి యంగ్ ఇండియా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజాపాలన –– ప్రగతి బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత సన్నబియ్యం వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు . టిఎస్పీఎస్సీ ద్వారా దాదాపు 70 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు . ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని . కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని, రైతులు, నేత కార్మికుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రాధాన్యతనుబట్టి పూర్తి చేస్తామని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని ప్రణాళిక ప్రకారం పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా అంటే ముఖ్యమంత్రికి ఎనలేని అభిమానమని పేర్కొన్నారు. రైతు బీమా రైతు భరోసా రైతు రుణమాఫీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. రైతుల సంక్షేమ లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు





